# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శనివారం | 23 | మార్చి | 2024    పేజీలు: 9


## హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ

2





# పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన ముక్తపుర్ నాయకులు**

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 22 (ప్రజాజ్యోతి): ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీని వీడి 45 మంది ఎమ్మెల్యే కుంభం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్లస్వామి ఎమ్.ఎమ్.సంఘం అధ్యక్షుడు కొండమడుగు చంద్రయ్య బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు

..మిగతా 2లో

## ఘనంగా ఏకశీల చలిదోన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

# బ్రహ్మోత్సవాలు

**నాంపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి పరుస్తానన్న ఎమ్మెల్యే**
**ప్రజల సంక్షేమ పథకాలు నెరవేరుస్తాం**
**చలిదోన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మరింత అభివృద్ధి పరుస్తా..**
**లక్ష్మణాపురం ప్రాజెక్టు పూర్తయితే రెండు లక్షల ఎకరాలకు సాగునీరు**
**గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల పాలై ఆగమైందన్న ఎమ్మెల్యే**





నాంపల్లి,మార్చి,22(ప్రజాజ్యోతి):మండలంలోని తుంగపాడు గౌరారంలో శుక్రవారం నిర్వహించిన ఏకశీల చలిదోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో భాగంగా బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. లక్ష్మీ నరసింహ స్వామి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ప్రభుత్వం హడావుడిగా ప్రజల భూములను తక్కువ ధరకు

..మిగతా 2లో

## రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే...**
**ఎన్టీఆర్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు..**

2



## భవిష్యత్తు తరాలకోసం ప్రతి నీటి బొట్టును కాపాడాలి

**ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి**
**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**

2





# పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలి

**మొదటి పేజీ తరువాయి...**

కొండమడుగు భాస్కర్ కొండమడుగు మల్లేష్ దేవిగారి ధనుంజయ మీసాల శ్రీనివాస్ కొండమడుగు నరేందర్ కొండమడుగు ఇస్తారి రామచంద్రం రాజయ్య మల్లయ్య బాలయ్య రమేష్ లక్ష్మయ్య నరసింహ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి వార్డ్ అధ్యక్షులు నార్లకంటి రాంరెడ్డి రెండో వార్డ్ అధ్యక్షులు ఇటమోని మహేష్, కోర్ కమిటీ మెంబర్ సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి ఇటమోని నరేందర్ సన్న నరసింహ యాదవ్ మునుకుంట్ల లక్ష్మణ్ గుండ్ల నవీన్ ఇటమోని నరసింహ శ్రీరామ్ పాండు కొండమడుగు శ్రీకాంత్ బండారు శేఖర్ రెడ్డి బాల్ రెడ్డి గోదాసు శ్రీశైలం వినోద్ రెడ్డి కొండమడుగు చంద్రయ్య జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకోసం ప్రతి నీటి బొట్టును కాపాడాలి

**ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 22(ప్రజాజ్యోతి):జీవకోటికి నీరే ప్రాణధారమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు తెలిపారు.శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవ సందర్బంగా జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు ఇంకుడు గుంతల నిర్వహణపై అవగహన కల్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు,మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉంటేలా అధికారులు అవగహన కల్పించాలని తెలిపారు.మానవులు చేసిన తప్పిదం వల్ల నేడు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నాం అని అన్నారు.నీటిని కొనుకొని త్రాగే స్టాయికి వచ్చామని, ఉన్న వనరులను జాగ్రత్తగా వాడుతూ భవితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టుని మనం కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనికోసం ప్రతి ఒక్కరు నీటి వృధాగా పోకుండా ఒడిసి పట్టుకోవాలని దీనికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని కలెక్టర్ తెలిపారు.నీరు వృదాగా పోకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని,గ్రామ,మండల కేంద్రాలలో సముహిక ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించాలని సూచించారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా

కలెక్టర్ ప్రతి ఒక్కరితో నీరు పోసి మొక్కని కాపాడాలి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అని నినాదం ఇపించారు.అనంతరం ఉద్యోగులతో నీటి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డివో మధు సూదన్ రాజ్,జెడ్పీ సీఈవో వి వి అప్పారావు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ , కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు,ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజ్,ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకశీల చలిదోన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకున్నందున, ప్రజలలో బాధ, ఆవేదనను ఉందన్నారు. ఇప్పటికీ ఇంకా కొంతమందికి ఆర్%ఆ% బి ప్యాకేజీ రాలేదని, ఇళ్లస్థలాలు పట్టాలు కూడా రాలేదని తెలిసిందన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ ప్రాంత ప్రజల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని రెండు లక్షల ఎకరాలకు సాగు, త్రాగు నీరు అందుతుందని అన్నారు. లక్ష్మణాపురం పర్యటకశాఖ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కొండ వరకు రోడ్డు వేయించి కొండను మరింత అభివృద్ధి పరుస్తానని, అవసరమైతే కొండమీదకు రోడ్డు వేసి పెద్దమనుషులు నడుచుకుంటూ వెళ్లే విధంగా తయారు చేసే బాధ్యత తనదని అన్నారు. పదవి త్యాగం చేసి పోరాడి ఓడిన వ్యక్తినని, మళ్లీ మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలు ఆడాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. రాబోయే ఈ ఐదు సంవత్సరాల్లో మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మొత్తం అభివృద్ధి చేసే బాధ్యత తనదని అన్నారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈ రాష్ట్రం అప్పులపాలై, ఆగమైందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం



కావాలన్నారు. ప్రజల సంక్షేమ పథకాలు ఇచ్చిన హామీలు త్వరలోనే నెరవేరుస్తామని తెలిపారు. అదే విధంగా రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. తప్పకుండా గెలిచే అభ్యర్థికే అధిష్టానం ఎంపీ టికెట్ కేటాయిస్తుందని నిర్ణయం త్వరలోనే తీసుకుంటారని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో కాంగ్రెస్ అధిక సీట్లు సాధిస్తుందని ఆశ భావవ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను నీతి, నిజాయితీగా నువ్వు శాసనసభ్యులుగా పనిచేస్తూ తప్పకుండా అభివృద్ధి చేస్తానని ప్రజల సమక్షంలో, దేవుని సన్నిధిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, శీలం జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పానగంటి వెంకటయ్య గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము బిక్షం ,కాంగ్రెస్ నాయకులు నేతళ్ళ కొండల్, లింగోటం మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు, దండిగ నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే...**

**ఎన్టీఆర్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు..**

కోదాడ టౌన్ మార్చి 22 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, ఎన్టీఆర్ జిల్లా డీసీపీ శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న రామాపురం క్రాస్ రోడ్, గరికపాడు చెక్పోస్టులను తనిఖీలు చేసి వారు మాట్లాడారు. ఇప్పటివరకు, జిల్లాలోని అన్ని చెక్పోస్టులలో 84 లక్షల రూపాయల వరకు నగదు, మద్యం ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో పనిచేయాలని వారు అన్నారు. దీనికోసం బోర్డర్ మీటింగ్ ని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్పోస్ట్ లలో 24 గంటలు



తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపి రవి కిరణ్, రూరల్ సీఐ రజిత రెడ్డి, జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, కోదాడ రూరల్ ఎస్సై లు అనిల్ రెడ్డి, చిలకల్లు ఎస్సై సతీష్ చిలుకూరు ఎస్సై సురభి రాంబాబు గౌడ్, రెండు రాష్ట్రాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా అన్నపూర్ణ

**వైస్ చైర్మన్ గా ఆదాసు నాగ రాణి ఏకగ్రీవ ఎన్నిక**

**ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

నాగార్జునసాగర్, మార్చి22(ప్రజాజ్యోతి): నందికొండ మున్సిపల్ నూతన ఛైర్‌పర్సన్‌గా 8వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగ రాణి విక్రమ్ లు ఏకగ్రీవంగాఎన్నికైయ్యారు.చైర్పర్సన్,వైస్ చైర్మైన్ గా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని శుక్రవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ అందజేశారు. నందికొండ మున్సిపల్ చైర్మన్ అనూష రెడ్డి,వైస్ చైర్మన్ మంద రఘువీర్ పై ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతోహాఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 11గంటలకు నూతన చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ప్రత్యేక సమావేశం ద్వారా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ప్రారంభించారు.ఈ సమావేశంలో



8 మంది కోరం సభ్యులు ఈర్ల రామకృష్ణ,మోహన్ రావు,మంగత నాయక్,రమేష్ జి,శిరీష మోహన్ నాయక్,శ్వేతా రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. అనంతరం నూతన చైర్మన్,వైస్ చైర్మన్ గా ఎన్నికైన అన్నపూర్ణ,ఆదాసు నాగ రాణి ని కాంగ్రెస్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియు కాంగ్రెస్ శ్రేణులు పులబొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ప్రజా సేవకోసం నిరంతరం శ్రమిస్తా నూతన చైర్మన్ అన్నపూర్ణ:ప్రజలసేవ కోసం నిరంతరం శ్రమిస్తానని నందికొండ మున్సిపాలిటీ నూతన ఛైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ అన్నారు. తనపై నమ్మకంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగా రెడ్డి తో పాటు ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజా సంక్షేమానికి తనవంతు ఎప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వివాదంగా మారిన పాముకుంట గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

**ఏడు సంవత్సరాల కింద ప్రభుత్వ నిధులతో పనులు ప్రారంభించారు .**
**నేడు ఆ స్థలం తనదేనంటూ కట్టడానికి కూల్చేసిన యజమాని..**



రాజపేట, మార్చి 22 (ప్రజాజ్యోతి): రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయం కోసం చేపట్టిన నిర్మాణం. ఆ స్థలం తనదేనంటూ రంగ బాలస్వామి అనే వ్యక్తి కూల్చివేయడంతో సమస్య మొదలై పరిధిలు దాటి జిల్లా అధికారుల, పోలీసుల వద్దకు చేరింది. దీంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెలితే రాజపేట మండలం పాముకుంట గ్రామంలో 2017 సంవత్సరంలో అప్పటి సర్పంచి జన్నేపల్లి జ్యోతి, కార్యదర్శి గనగాని శంకర్ గౌడ్, పాలకవర్గం తేదీ ,20 ఫిబ్రవరి 2017 న చేసిన తీర్మానం ప్రకారం రంగ బాలస్వామి కి చెందిన సుమారు 227 గజాల ఇంటి స్థలంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 13 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు కాగితాలు చెబుతున్నాయి. ఆ సమయంలో ఉపేందర్ అనే వ్యక్తి కాంట్రాక్టర్‌తో నిర్మాణం పనులు సుమారు 1,70,000 రూపాయల పనులు అయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అందుకు సంబంధిత బ్యాంకు ఉపాధి కూలీల వివరాలు డబ్బులు డ్రా చేసిన వివరాలను ఆధారాలతో పలువురు గ్రామస్తులు తెలియజేశారు. అప్పటి పంచాయతీరాజ్ డిప్యూటీ ఈ వెంకటేశ్వర 30 మార్చి 2017లో డబ్బులు మంజూరి చేసినట్లు సంబంధిత ఆధారాలు అందజేశారు. అట్టి నిర్మాణాన్ని ఇటీవల గ్రామపంచాయతీ రికార్డులో పేరు వస్తున్న రంగ బాలస్వామి స్థలం తనదేనంటూ ధ్వంసం చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదులు చేశారు. సంబంధిత ఆధారాలను గ్రామస్తులు వారికి అందజేశారు. గ్రామపంచాయతీ ఆస్తిని, ప్రభుత్వ నిధులతో చేపట్టిన బిసుమిటును ధ్వంసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 23వ తేదీన రాజపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం లో వినతిపత్రం అందజేసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ను వివరణ కోరగా గ్రామపంచాయతీ రికార్డులో రంగబాల స్వామి పేరు ఉందని, అట్టి స్థలంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మాణం జరిగినది వాస్తవమే ఇట్టి విషయాన్ని అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు. ఇటీవల పోలీసులు కూడా సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టినట్లు కార్యదర్శి చెప్పారు.

# గ్రామాల్లో వీధి సింహాల బెడద

**బయటకు వెళ్లాలంటే అదలెత్తిపోతున్న ప్రజలు ప్రాణాలకు రక్షణ కల్పించాలంటూ అధికారులను కోరుకుంటున్న గ్రామస్తులు... అయినా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు...**

మోతె మార్చి 22 ( ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండలం లోని 29 గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామాల్లో వీధి కుక్కలు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధిలా వెంట కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ..ఎక్కడ చూసిన అవే కనిపించి గ్రామస్తులను బెంబలెత్తిస్తుండటం గమనార్హం. ఇదిలా ఉండగా స్కూలుకు వెళ్లే చిన్న పిల్లల,ద్విచక్ర వాహనా దారులు సైతం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బయటకు వెళ్లాలంటే వణికిస్తున్నాయి.దీనిని బట్టి చూస్తుంటే గ్రామాల్లో కుక్కల బెడద ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. ఎంత చెప్పినా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రోజుకు ఒకటి రెండు కేసులు ప్రభుత్వ దవాఖానకు వస్తుందని వైద్య సిబ్బంది చెప్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నుంచి మమ్మల్ని కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## 24న జై స్వరాజ్ పార్టీ లోక్‌సభ ఎన్నికల స్టీరింగ్ కమిటీ సమావేశానికి అందరూ హాజరుకావాలి

**జాతీయ అధికార ప్రతినిధి పురం సంతోష్ కుమార్**

నార్కట్ పల్లి మార్చి 22 (ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలో శుక్రవారం రోజున జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, భువనగిరి ఎంపీ అభ్యర్థి పురం సంతోష్ కుమార్ పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా అన్ని పార్లమెంట్ అభ్యర్థులు,పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,మహిళా నాయకురాల్లు అందరూ తప్పక సికింద్రాబాద్ లోని మన జాతీయ ప్రధాన పార్టీ కార్యాలయానికి హాజరు కావాలని,మరో నాలుగు పార్లమెంట్ స్థానాలు ఖమ్మం,నల్లగొండ,పెద్దపల్లి, నగర్ కర్నూల్ పెండింగ్ లో ఉన్నందున అట్టి స్థానాల అభ్యర్థులను ప్రకటిస్తామని తె లంగాణలో కచ్చితంగా భువనగిరి, సికింద్రాబాద్, మల్కాజ్ గిరి,కరీంనగర్,ఖమ్మం ఐదు స్థానాల్లో కచ్చితం గా గెలుస్తామని పురం సంతోష్ కుమార్ విలేకరులకు తెలిపారు.



## సిండికేట్‌గా మారిన మిల్లర్లు తక్కువ ధరతో రైతును దోచుకుంటున్నారు

**రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ,మార్చి 22, (ప్రజాజ్యోతి): రైస్ మిల్లర్స్ సిండికేట్ గా మారి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించకుండా దోచుకుంటున్నారని సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం ఆయన మిల్లుల వద్ద రైతులు పడుతున్న అవస్థలు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైస్ మిల్లులో రైతులు ధాన్యం అమ్మాలంటే అనేక ఇబ్బందులకు పడాల్సి వస్తుందని,అమ్మ బోతే అడివి, కొనబోతే కొరివి అన్న చందనముగా రైతుల పరిస్థితి తయారైందన్నారు.నారు కోసం 10 కిలోల వరి విత్తనాలు రూ1100 నుంచి1200 రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నా రైతులు,పండించిన వరి ధాన్యం అమ్మబోతే క్వింటాలకు తక్కువగా రూ 2000, అధికంగా రూ 2,400 వరకు అమ్మవలసి వస్తుందన్నారు. వ్యవసాయ, పౌర సరఫరా శాఖల అధికారులు చూసి చూడనట్లుగావ్యవహరిస్తున్నారని వారి పర్యవేక్షణ కరువైందన్నారు.ఈ సీజన్ లో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, అతి కష్టంగా బావులు, బోర్ల కింద పండించిన వరి ధాన్యం అమ్మే విషయంలో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని,మిల్లర్లు తేమ, తాలు సాకుతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని, దీంతోరైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో మిల్లర్లు అడిగిన ధరలకే ధాన్యము అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.వారం రోజుల క్రితం మహేంద్ర చింట్లు 2400, కావేర చింట్లు 2750 ఇదే మిల్లర్లు కొనుగోలు చేశారని,నేడు ధాన్యం అన్ని ప్రాంతాల నుంచి ఒకేసారి రావడంతో సిండికేటుగా ఏర్పడి ధర 2100 నుంచి 2400 చెల్లించడమే గాక,కొన్ని మిల్లులు ఒకరోజు, మరుసటి రోజు మరో కొన్ని మిల్లులు యాజమాన్యాలు మాట్లాడు కుని తమ ఇష్టానుసారంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని కోరారు. వారి వెంట రైతులు సైదులు, బాలు, వెంకన్న, మధుబాబు, గోనియా నాయక్, రమేష్, కొండలు, తదితరులు ఉన్నారు.





## మీనా మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

మిర్యాలగూడ, మార్చి 22, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలైన హైకీ, 24/7.ఏ ఐ ల ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారని ప్రిన్సిపాల్ కే.సునీత తెలిపారు. ఈ నియామకాలకు మిర్యాలగూడ పరిసర ప్రాంతాల నుండి దాదాపు 300 మంది రిజిస్ట్రేషన్ చేసుకుని హాజర వ్వడం జరిగిందన్నారు. హైకీ డైరెక్టర్ గౌతమ్ రెడ్డి, టాస్క్ క్లస్టర్ మేనేజర్ జి.సుధీర్ లు పాల్గొని విద్యార్థినులను వివిధ అంశాల పట్ల ఇంటర్వ్యూ నిర్వహించడంతో పాటు, నిపుణత సాధించిన వారిని ఎంపికచేయట జరిగింది. హైకీ కంపెనీకి 21 మంది ని 24/7.ఏఐ సంస్థకు 80 మందిని ఎంపిక చేశారన్నారు.ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఎం.డి మహమ్మద్ ఆలీ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ నియామకాలు పొందిన అందరిని అభినందిస్తూ మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలను మున్ముందు తీసుకొని రావటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలబూతున్,వైస్ ప్రిన్సిపాల్ వి.వాణి, డ్రైవ్ కోఆర్డినేటర్ ఫయాజ్,రమేష్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ జలంధర్ రెడ్డి**

భువనగిరి “22 ప్రజాజ్యోతి : రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో. గర్ల్ ఎంపవర్మెంట్ త్రు ఎడ్యుకేషన్ అనే కార్యక్రమాన్ని భువనగిరి పట్టణం లోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో మహిళల,అధికారం విద్యతోనే సహకారం,అనే అంశం పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యుడు,పగిడాల జలంధర్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు

పి. కొండల్ రెడ్డి రోటరీ క్లబ్ సెక్రెటరీ అనీఫ్ మెమన్, మరియు,ప్రముఖ ప్రయాణి కుదు బిజ్జు,బిపి,ఫ్రమ్ తిరువనంతపురం దాదాపు 800 రోజుల పైన దేశ పర్యటన నిమిత్తం పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యా ర్థులకు, అధికారం యొక్క ప్రాముఖ్యతను తన మాటలలో తెలియజేసారు.ముఖ్యంగా, విద్యార్థులకు మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా,మరియు సామాజికంగా,ఉన్నటువంటి అధికారాలను వివరిస్తూ వారిని ప్రోత్సహించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంగన్‌వాడిలో శ్రీమంతాలు

**చిలుకూరు అంగన్ వాడి కేంద్రం -4లో శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న సూపర్ వైజర్ సునీత, టీచర్ కవిత**



చిలుకూరు : మార్చి 22 (ప్రజాజ్యోతి) : చిలుకూరు అంగన్ వాడి కేంద్రం -4లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలకు చిన్నారులను పంపించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు అంగన్ వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారం ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్ సిరికొండ కవిత, పుల్లమ్మ, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ మున్సిపల్ కార్యవర్గం ఎన్నిక

చౌటుప్పల్ మార్చి 22 (ప్రజాజ్యోతి): బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ నూతన కార్యవర్గం ను శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు గా కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా పోలోజు శ్రీనివాస చారి (శ్రీరామ్ ),గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, గట్టు మొగిలయ్య,గోశిక నీరజ,నల్ల శివ ప్రసాద్,ప్రధాన కార్యదర్శులుగా వనం ధనుంజయ్య, కడారి ఐలయ్య యాదవ్,కార్యదర్శులు పలేం అశోక్ గౌడ్,ఉప్పాగుల శ్రీశైలం గౌడ్, వెల్లంకి రవి, గుర్రం శ్రీనివాస్,మైలారం మల్లేష్, గౌషిక భాస్కర్, కోశాధికారిగా ఊదరి రంగయ్య, సభ్యులుగా కొండూరు దుర్గయ్య, బత్తుల రాజశేఖర్ గౌడ్, చెన్నగొని శివప్రసాద్, తోకల సాయి, చిలువేరు శివ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రమన గోని శంకరయ్య, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి,దానోజు బిక్షమా చారి,ఉడుగు వెంకటేష్ గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,అలె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ లక్ష్మీ నరసయ్య

పాలక వీడు, మార్చి 22( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పార్లమెంటు ఎలక్షన్ కోడ్ లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పాలకవీడు ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది. సందర్భంగా మాట్లాడుతూ నగదు అధికంగా తీసుకెళ్లేవారు తగిన ఆధారాలు తో ఉండాలని, లేనియెడల నగదు సీజ్ చేయబడునని, వారు తెలియజేశారు.



# ఫకీర్ పురం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు

**తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం**
**తల్లులు, పిల్లలకు ఆరోగ్య సలహాలు, సూచనలు**



నాంపల్లి,మార్చి,22(ప్రజా జ్యోతి):పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలోని ఫకీర్ పురం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ శశికళ పలు సూచనలు సూచించారు. తల్లులకు పోషకాహారం, తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం అన్నారు. ఐవైసిఎఫ్ పద్ధతులు చిరుధాన్యాల ప్రాముఖ్యత, ప్లాస్టిక్ నిషేధం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ వంటలు ఉపయోగాల గురించి ప్రీస్కూల్ ప్రాముఖ్యత, ఆట పాట కథ ప్రాముఖ్యత గురించి వివరించారు. బయటి ఆటలు లోపలి ఆటల వలన సూక్ష్మ కండరాల స్థూల కండరాల అభివృద్ధి చెందడం మరియు మేధోశక్తి పెరగడం ఇవన్నీ అంగన్వాడి స్కూల్ లోనే సాధ్యమవుతాయని వివరించారు. ప్రైవేటు స్కూలుకు దీటుగా నర్సరీ ఎల్కేజీ, యూకేజీ విద్యను బోధించడం మరియు పౌష్టికాహారం అందించడం తల్లులకు అవసరమైన సలహాలు సూచనలు సూచించారు .బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేయడం, లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు సరియైన పోషణ పద్ధతులు, ఆరోగ్య సలహాలు, సూచనలు ఇవన్నీ కేవలం అంగన్వాడీలోనే సాధ్యం. గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ,అంగన్వాడి టీచర్లు కల్లాల స్వర్ణ, ఆయమ్మ సుశీల, గ్రామ పెద్దలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆర్మీయువభారత్ ఫౌండేషన్**
**చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్**

అడ్డగూడూరు మార్చి 22 (ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో గత కొద్దిరోజు క్రితం విద్యుత్ ఘాతంతో మరణించిన బోనాల లక్ష్మి కుటుంబ సభ్యులకు ఆర్మీ యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ సహకారంతో అడ్డగూడూరు మండల కన్వీనర్ మర్త రమేష్ ఆధ్వర్యంలో



5000 /- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ఆర్మీ యువభారత్ ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గొడిశాల నర్సయ్య గౌడ్ , మంటిపల్లి సతీష్ యాదవ్,కుతాటి నరేష్, ఖమ్మంపాటి శేఖర్ గౌడ్, నోముల యాదగిరి, అంబటి యాకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల్లో గట్టి భద్రత

**ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి.**
**సీజర్ చేసిన వాటికి రసీదు ఇవ్వాలి.**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 22(ప్రజాజ్యోతి):అన్ని చెక్ పోస్టులలో గట్టి భద్రత చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న నగదు,బంగారు ఇతర వస్తువులు ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరుచుట జరుగుతుందని ఆయన తెలిపారు.ఇప్పటివరకు నగదు రూ.27.08 లక్షలు,మద్యం 1156 లీటర్లు,బంగారం 229 గ్రాములు వాటి విలువ రూ.15.48 లక్షలు అలాగే రెడీమేడ్ వస్తువుల విలువ రూ. 24 .67 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టులలో గట్టి భద్రత ఏర్పటు చేయడం జరిగిందని ఆబ్కారీ శాఖ, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీమ్స్ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అలాగే లిక్కర్ కేసులు ఎక్కువ నమోదు చేయాలని తెలిపారు. నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్న బాధితులు జి.38 గ్రీవెన్స్ సెల్ లో ఆధారాలు చూపితే అందచేస్తామని తెలిపారు.

# గ్రామాల్లో వీధి సింహాల బెడద

**బయటకు వెళ్లాలంటే అదలెత్తిపోతున్న ప్రజలు...**
**ప్రాణాలకు రక్షణ కల్పించాలంటూ అధికారులను కోరుకుంటున్న వైనం ...**
**అయినా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు...**



మోతె మార్చి 22 ( ప్రజాజ్యోతి ): సూర్యాపేట జిల్లా మోతె మండలం లోని 29 గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామాల్లో వీధి కుక్కలు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధిలా వెంట కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ. ఎక్కడ చూసిన అవే కనిపించి గ్రామస్తులను బెంబలెత్తిస్తుండటం గమనార్హం. ఇదిలా ఉండగా స్కూలుకు వెళ్లే చిన్న పిల్లల,ద్విచక్ర వాహనా దారులు సైతం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బయటకు వెళ్లాలంటే వణికిస్తున్నాయి.దీనిని బట్టి చూస్తుంటే గ్రామాల్లో కుక్కల బెడద ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. ఎంత చెప్పినా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రోజుకు ఒకటి రెండు కేసులు ప్రభుత్వ దవాఖానకు వస్తుందని వైద్య సిబ్బంది చెప్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నుంచి మమ్మల్ని కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి ..ముస్కు శ్రీనివాస్ రెడ్డి

అనంతగిరి మార్చి 22 (ప్రజా జ్యోతి) : పార్లమెంటు ఎన్నికల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నీటిపారుదల %ఽ% పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా మరింత ఎక్కువ మెజార్టీ రావాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపుకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ ఉమా శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుగుల గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మండల నాయకులు దేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్సిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి

**ఎస్ఐ -2 సలిగంటి నరేష్**




గరిడేపల్లి మార్చి 22(ప్రజా జ్యోతి): విద్యార్థులు ఒత్తిడిని జయించి లక్ష్యాలను చేరుకోవాలని ఎస్ఐ -2 సలిగంటి నరేష్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల ఆదర్శ పాఠశాల లో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్స్,పోలీసు,కళాబృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులకు రక్షణ చట్టాలు,విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం,సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. షీ టీమ్స్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,విద్యార్థులు సమస్యలు ఉంటే



అధ్యాపకుల దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అంతేకాకుండా మానసిక ధైర్యం కలిగి ఉండాలని,అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రుల కోరికలను,కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నదని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ గాళ్ళ మోసాలకు గురు కావద్దని అన్నారు. తమ వ్యక్తిగత వివరాలు,బ్యాంక్ ఖాతా,ఏటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని అన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని,మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని,అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ రైటర్ లింగయ్య,ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భార్గవి, షీ టీం హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్, యల్లారెడ్డి,పోలీస్ హెడ్ కానిస్టేబుల్స్ సత్యనారాయణ, శ్రీనివాసరావు, భాస్కర్,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపి,చారి, క్రిష్ణ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తోట అలివేలు



అడ్డగూడూరు మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చౌల్లరామారం గ్రామానికి చెందిన తోట అలివేలు ను నియమిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షుడు ననుబోతు సైదులు యాదవ్ తెలపడం జరిగింది ఈ సందర్భంగా తోట అలివేలు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమించిన మండల అధ్యక్షు డు సైదులు , జిల్లా అధ్యక్షు డు పాశం భాస్కర్ , తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి మూడోసారి ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ ఉండడం కోసం తన వంతు సహాయకారాలు అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ కాప రవి, కో కన్వీనర్ వెంకటేశ్వర రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర,ఉపాధ్యక్షులు బల్నే పెద్ద బిక్షం మద్ది నరేందర్. గుండా రమేష్ మహిళా నాయకురాలు కురుకుల అరుణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## పాలకవీడు మండలంలో ఎక్సేంజ్ దాడులు

పాలక వీడు, మార్చి 22( ప్రజా జ్యోతి): పాలక వీడు మండల%శీ%లో ఆర్ లక్ష్మా నాయక్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సూర్యాపేట అధ్వర్యంలో హుజూర్‌నగర్ స్టేషన్,



డీటీఎఫ్ సూర్యాపేట, కోదాడ స్టేషన్‌ల బృందాలు విస్తృత దాడులు నిర్వహించాయి. పాలకవీడు మండలంలో శూన్యంపాడు తండ, జానపాడు, కల్మెట్ తండ, పాలకవీడు గ్రామంలో దాడులు నిర్వహించారు. పలు మండలాల తో సహా పాలక వీడు మండలం లో కలిపి 4 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు వ్యక్తులు అరెస్ట్. 50 లీటర్ల నాటుసారా 40 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు 800 లీటర్ల పానకం ధ్వంస చేశారు. ఈ దాడులలో యస్ ఐ లు జగన్మోహన్ రెడ్డి ,గోవర్ధన్, కానిస్టేబుల్స్ దనుంజయ్, నరేష్ ,రవి,నాగరాజు,పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ ఇంటింటి సర్వే

రాజాపేట, మార్చి 22 (ప్రజా జ్యోతి): ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవరోజు శుక్రవారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వివిధ కార్యక్రమాల యోజన జరిగింది. ఉదయం వ్యక్తిత్వ వికాసంలో భాగంగా యోగ, సూర్యనమస్కార్, ఆసనాలు, వ్యాయామం అభ్యాసం చేసారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరం నుండి అనుకూలమైన ఆలోచనలు వస్తాయన్నారు యోగ ద్వారా మనిషి సంపూర్ణ ఆయుషు పొందగలుగుతాడన్నారు. ఈఅల్పాహారం అనంతరం రఘునాథపురం,చిన్నగొరాయపల్లి గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు . ఈ సర్వేలో ప్రభుత్వం నుండి అందాల్సిన పథకాలు అందరికి అందుతున్నాయా లేదా అనే నివేదిక తీసుకున్నారు. బడి ఈడు వయసు ఉండి బడికి వెళ్ళని విద్యార్థులు వివరాలు సేకరించారు .18 సంవత్సరాల వయసు ఉండి ఓటు హక్కు నమోదు చేసుకొని యువతకి అవగాహన కల్పించారు.



## ఘనంగా పోరెల్ల మహేష్ 11వ వర్ధంతి సభ

తిరుమలగిరి మార్చి 22 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో కామ్రేడ్ పోరెల్ల మహేష్ పదకొండవ వర్ధంతి మహాసభ ను సిపిఐ గ్రామ శాఖ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల పొల్గొని యాదగిరి మాట్లాడుతూ పోరెళ్ల మహేష్ తన జీవితకాలం మొత్తం కూడా ఎర్రజెండా పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆకలి, దప్పిక లు మరిచి పోరాటాలు చేశారని, ఆయన స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం అని అన్నారు. పోరెళ్ల మహేష్ బాల్యం నుంచి కూడా అనేక కష్టాలను ఎదుర్కొన్నారని, చిన్న వయసులోనే గొప్ప పేరు సంపాదించుకున్న వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యులు ఎండి ఇక్బాల్, ప్రజానాట్యమండలి జిల్లా బాధ్యులు జంపాల మల్లయ్య,గ్రామ శాఖ కార్యదర్శి కనుక అశోక్, 2వ మాజీ వార్డు నెంబర్ ఎల్లంల కొమురెల్లి, సుంచు సత్తయ్య, నాగుల గాని మల్లయ్య,కుదురుపాక ఉప్పలయ్య, ఎల్లముల కొమురయ్య, ముత్యాల యాకన్న, కాసాని సతీష్, తదితరులు పాల్గొన్నారు



## చిలుకూరు గ్రామాలో మంచినీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలి

చిలుకూరు : మార్చి 22 (ప్రజాజ్యోతి) : గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లుగా జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్, ఎంపీడీవో గిరిబాబులు అన్నారు. శుక్రవారం చిలుకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మంచినీటి బోరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎండాకాలంలో ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలకు వచ్చేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్ ఉద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మోదీ పథకాలు గడపగడపకు వివరించాలి

రాజాపేట, మార్చి 22 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వ మోదీ పథకాలు గడపగడపకు వివరించాలని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి బిజెపి కార్యకర్త, నాయకులు భాగస్వాములు కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బిజెపి నూతన మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతిఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలని అలాగే కేంద్రప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి గడపగడపకు వెళ్లి వివరించి బీజేపీ కమలంపువ్వు గుర్తుకు ఓటువేసే విధంగా ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, గిరిజనమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా గణేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నెమిల మాజీ సర్పంచ్ మమతా రమేష్, దాచేపల్లి శ్రీనివాసు, పాల సొసైటీ చైర్మన్



గాంధ్ల నర్సింగరావు, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి బూర్గు శేఖర్ రెడ్డి, , ఎర్రగోకుల వినోద్, రామకృష్ణ రాజం నగేష్, రాజు శివ గణేష్ పెంట నాగరాజు, కోయ మధు, గుజ్జ రామ చంద్ర, నవీన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి

**కాంగ్రెస్ ఖాతాలోకి హాలియా మున్సిపాలిటీ**

హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇబ్రాహీం పేట రెండవ వార్డ్ కౌన్సిలర్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎక్స్ అఫిషియో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు 12 మంది కౌన్సిలర్లకు 10 మంది కౌన్సిలర్లు హాజరై ఓటింగ్లో పాల్గొని చైర్ పర్సన్ గా అనుపమ






నరేందర్ రెడ్డి ని బలపరిచారు.ఎన్నికైన చైర్ పర్సన్ ను ఆర్డీఓ శ్రీనివాసరావు సమక్షంలో చైర్ పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సార్వత్రిక ఎన్నికల కోడ్ ఉండడం వలన నిరాడంబరంగా సాయంత్రం హాలియా మున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ చైర్ పర్సన్ గా యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఈసందర్భంగా నూతన చైర్మెన్ గా ఎన్నికైన అనుపమ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేపడతానని తెలిపారు.మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహాయ సహకారాలతో హాలియా మున్సిపాలిటీ ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలీ,కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి,వర్ర వెంకట్ రెడ్డి,అన్నెపాక శ్రీనివాస్, దేపావత్ ప్రసాద్ నాయక్, చింతల దీప్తి,గౌని సుధారాణి, తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ,నల్లబోతు వెంకటయ్య,పీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ,మలిగిరెడ్డి లింగారెడ్డి,రావుల చిన్న బిక్షం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## రాజపేటలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



రాజాపేట మార్చి 22 (ప్రజా జ్యోతి ) జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృదుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యకలాపాలు భాగంగా బేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిని సత్కరించడం ద్వారా బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు , ఫ్రాకులు పంపిణీ కార్యక్రమాన్ని శు క్రవారం రాజాపేట మండలం నెమిల అంగన్‌వాడీ కేం ద్రం – 1 లో జరిగింది. దినిలో పోషన్ పక్వాడ మాసం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సెక్టార్ సూపర్‌వైజర్ రమణకుమారి , జిల్లా మహిళా సాధికారత కేంద్రం హర్ష, నికిత, మనీషా , సుమలత , అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆడబిడ్డ తల్లి , పాప , అమ్మ , అత్తగారు పాల్గొన్నారు. చల్లూరు, నర్సాపురం గ్రామాల్లో పోషన్ పక్వాడ సమావేశాలు నిర్వహించి పోషకాహారం పై తల్లులకు అంగన్వాడీ టీచర్లు బాలమని ,మంజుల ,పెంటమ్మ అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ పద్మ తో పాటు శోభ రాణి విజయలక్ష్మి తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## చిలుకూరు జీపీ వద్ద చలివేంద్రం ప్రారంభం

చిలుకూరు మార్చి 22 (ప్రజాజ్యోతి): చిలుకూరు గ్రామపంచాయతీ వద్ద జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్, ఎంపీడీవో గిరిబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. కార్యక్రమంకు ముందు




గ్రామ పంచాయతీ రికార్డులను వారు పరిశీలించారు. రికార్డుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు

నిడమనూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి):రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన నిడమనూరు మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హలియ నుంచి మిర్యాలగూడ వైపు ఉద్యోగ నిమిత్తం ద్విచక్ర వాహనం మీద బయలుదేరిన కానిస్టేబుల్ శివారెడ్డి నిడమానూరు బస్టాండ్ ఎదురుగా 167వ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా వెంగన్నగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (ఆర్ఎంపి) నిడమానూరు సెంటర్లో ఎదురుగా వచ్చిన మరో హలియ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని మెరుగైన వైద్యం కోసం 108 మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.




## భువనగిరి జిల్లా కోర్టులో మహిళా బార్ అసోసియేషన్‌ను ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు

**మహారాజ,కే,శరత్**

భువనగిరి,మార్చ్ 22 (ప్రజాజ్యోతి): భువనగిరిలోని జిల్లా కోర్టు ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు మహారాజ జస్టిస్,కే శరత్ యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి,హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్,జస్టిస్ కె.సుజనలు నూతనంగా నిర్మించబడిన బార్ అసోసి యేషన్,ప్రత్యేకంగా నిర్మితమైన మహిళా,బార్ అసోసియేషన్ మరియు దీవిస్ లాబోరేటరీస్ వారి సౌజన్య ముతో ఏర్పాటు చేసిన మంచినీటి సదుపా యాన్ని ప్రారం భించారు, కార్యక్రమములో న్యాయ మూర్తులు బార్ అసోసి యేషన్,చేస్తున్న కృషిని అభినందించి ప్రజలకు సత్వర న్యాయ పరిష్కారంఅందటంలో ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు.భువనగిరి న్యాయ వాదుల సంఘం,అధ్యక్షులు నాగారం అంజయ్య,కార్యదర్శి సి.హెచ్.రాజశేఖర్ రెడ్డిలు న్యాయ వాదుల సంక్షేమనికి పాటు పడుతున్నట్లు,జిల్లాలో మౌలిక సదుపాయాలు ఇంకా కల్పించ టానికి సహకారం అందచే యాలని తెలిపారు. కేశవరెడ్డి,యం.ఎ.రఫీ ఇతర న్యాయ వాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు అదనపు,సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ,రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు,అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్,చౌటుప్పల్ న్యాయ మూర్తి,మహతి,ఆలేరు న్యాయ మూర్తి,సుమలత, తదితరులు పాల్గొన్నారు.







## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

**చిలుకూరులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**చిలుకూరులో కాంగ్రెస్ మండల పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు**

చిలుకూరు : మార్చి 22 (ప్రజాజ్యోతి) త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చిలుకూరులో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మండలం నుండి ఎంపీ ఎన్నికల్లో భారీ మెజారిటీ రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు అనంతరం కోదాడ, హుజూర్నగర్ లో ముమ్మరంగా చేస్తున్న అభివృద్ధి పనులను హర్షిస్తూ పార్టీ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు.

**కాంగ్రెస్ పార్టీలో ఘర్షణ**

కాగా కాంగ్రెస్ మండల పార్టీ సమావేశంలో నాయకుల మధ్య వివాదం చిలికి గాలివానల మారి ఘర్షణకు దారి తీసింది. గ్రామ శాఖకు తెలియకుండా గ్రామాల్లో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని గ్రామాల్లో పలువు నాయకులు మండల పార్టీ నాయకులపై ఘర్షణకు దిగారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన మొదటి మండల పార్టీ సమావేశం గందరగోళం నెలకొంది. మాజీ ఎంపీపీ బజ్జురి వెంకటరెడ్డి పై పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘర్షణకు దిగారు. కావాలనే గ్రామాల్లో తిరుగుతూ పార్టీ వ్యతిరేకవర్గమును కాంగ్రెస్ పార్టీలో చేర్పించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసి బొల్లి శెట్టి శిరీష నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ బజ్జురి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్ -ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మస్జీద్ -ఏ- సరాయే మీర్ఆలంలో ప్రత్యేక ప్రార్థనలు**



మిర్యాలగూడ, మార్చి 22, ( ప్రజా జ్యోతి ): సోదర భావానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో "మస్జీద్ -ఏ- సరాయే మీర్ఆలం"(పెద్ద మజీద్) లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను అబ్దుల్లా నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీనా కళాశాల అధ్యక్షులు మహిమద్ అలీ, మౌలానా మగ్దుం, అహ్మద్ చావుష్, అక్బర్, కరిముల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ అధ్యక్షులు అజారుద్దీన్, జమ్మియతుల్ అవాం అధ్యక్షులు సమీ ఖాద్రి, కౌన్సిలర్లు జానీ, సలీం, దేశిడి శేఖర్ రెడ్డి,శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, సీనియర్ జర్నలిస్టు లు ఖాజహమీదుద్దీన్, అస్లాం , తదితరులు పాల్గొన్నారు.



## మద్యానికి బానిసైన వ్యక్తి మృతి



పెన్ పహాడ్ మండలం మార్చి 22(ప్రజా జ్యోతి): మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దసీతారాం తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పి.రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బానోతు శ్రీను(58) గత కొన్నేళ్లుగా మద్యానికి పూర్తిగా బానిసయ్యాడు. దానితో ప్రతీరోజు లాగానే మద్యం సేవించి ఇంటిలో నిద్రించాడు. మృతుని భార్య అర్ధరాత్రి సమయంలో మంచినీరు తాపిద్దామని లేపి చూడగా మృతునిలో చలనం లేకపోవడంతో మరణించినట్లు నిర్ధారించుకున్నారని, మృతుని పెద్దకొడుకు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి వివాహం జరిగిన ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు.

## ఇస్లావత్ బాలు మృతి బాధాకరం

**పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి**

కొండమల్లేపల్లి మార్చి 22 ప్రజా జ్యోతి: దేవరోని తండా గ్రామ మాజీ సర్పంచ్ రాకేష్ గారి పెదనాన్న కుమారుడు ఇస్లావత్ బాలు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన టీపీసీసీ మెంబర్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి . ఈకార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి , కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు , మాజీ సర్పంచ్ రమావత్ రవి ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కొర్ర నాగరాజ్ నాయక్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ యేకుల అంబేద్కర్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు బోడ అశోక్ ,సయ్యద్ మోయిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# నారాయణగూడెం వివోఏపై చర్యలు శూన్యం

**సభ్యులే నిర్ణయించుకోయివాలి.. డిఆర్డిఓ పిడి మధుసుదన్ రాజు**

**ఒక్కశాతం కూడా కానీ స్త్రీనిధి లోన్ల వసూళ్లు**

పెన్ పహాడ్ మండలం మార్చి 22(ప్రజా జ్యోతి) : నారాయణగూడెం వివోఏపై చర్యలు శూన్యం ,గత సంవత్సరం అక్టోబర్ నెలలో గ్రామస్థుల వినతి మేరకు,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నారాయణగూడెం గ్రామంలో 24 మహిళా సంఘాలు 152 సంఘాల సభ్యులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ బహిరంగ విచారణలో రూ.15 లక్షల 17 వేల నగదును బ్యాంకులలో జమ చేయకుండా వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)సొంత ఖర్చులకు వాడుకున్నట్లు బహిర్గతమైంది. గ్రామస్తులు, మహిళా సంఘాల బాధ్యులు వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) కుర్చి ప్రమీలను నిలదీశారు. దాంతో నెల రోజుల్లో నగదు మొత్తాన్ని జమ చేస్తానని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో అధికారులు గ్రామం నుండి వెన్ను తిరిగారు. మహిళా సంఘాల డబ్బును బ్యాంకుల్లో జమ చేయకుండా సొంతానికి వాడుకున్న వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)నేటికీ వాటిని తిరిగి జమ చేయకపోక, సదరు వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ కుంబకోణం వెనుక ఎంతమంది పెద్దమనుషుల పేర్లు ఉన్నాయోనన్న అనుమానాలకు వ్యక్తమవుతున్నాయి. సభ్యులే నిర్ణయించుకోయివాలి %--%డిఆర్డిఓ పిడి మధుసుదన రాజు,వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లను స్థానిక సంఘాల సభ్యులే ఎన్నుకుంటారు కాబట్టి సభ్యులే నిర్ణయించుకోవాలి. వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) అక్రమలకు పాల్పడితే సంబంధిత బాధిత సభ్యులు సదరు వివోఏపై క్రిమినల్ కేసు ఫైల్ చేయాల్సి ఉంటుంది. పోలీసులు అక్రమాలకు పాల్పడిన వివోఏ నుండి డబ్బును రికవరి చేస్తారు. అంతేకాక సభ్యులందరు సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన వివోఏ ను ఎన్నుకునే వేసులుబాటు కూడా ఉంది.

ఆర్థికంగా ఎదగాలని భావించే మహిళలకు స్త్రీనిధి వరంగా మారింది. తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ గ్రామీణ ప్రాంత పేద మహిళలకు ఆసరాగా నిలుస్తోంది. పేదరిక నిర్మూలనకు సహకార సమాఖ్య తరహాలో 2011 అక్టోబర్ 8న నాటి రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి సంస్థను ఏర్పాటు చేసింది. నాటి నుంచి నేటి వరకు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతూ పెద్దఎత్తున రుణాలిచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇదే తరహాలో మండలంలోని పేద, దిగువ మధ్యతరగతి మహిళలు ఆర్థికంగా ఎదగాలని భావనతో ఋణాలు అందచేశారు. అయితే ఈ విధంగా అందచేసిన రుణాలను తిరిగి చెల్లించడంలో సంబంధిత రుణాలు తీసుకున్న మహిళలు విఫలమవుతున్నారో లేక అధికారుల మాయాజాలమో తెలియడం లేదు.గత 2023 మార్చిలో 2024 మార్చి వరకు రూ. 472.94 లక్షలు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వాళ్ళు వసూలు చేసింది కేవలం రూ. 3.58 లక్షలు మాత్రమే అంటే వసూలు అయిన మొత్తం లక్ష్యంలో కేవలం 0.75 శాతం మాత్రమే. అయితే గ్రామాల్లో రుణాలు తీసుకున్న మహిళలు వారి రుణాలను కడుతూ వచ్చినా కొంతమంది వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)లు, అధికారులు చేతివాటం చూపించి సంబంధిత అకౌంట్‌లో జమచేయకుండా స్వంత ఖర్చులకు వాడుకుంటూ కాజేశారని గుసగుసలు వినపడుతున్నాయి.వివోఏల పాత్ర కీలకం స్త్రీనిధి పథకం ద్వారా లబ్ధిపొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ప్రతి మహిళ సంఘంలో చేరి ఋణ సహాయంతో ఏదో ఒక వ్యాపారం ప్రారంభించి తన కాళ్లమీద తాను నిలబడే స్థాయికి ఎదుగుతున్నారు.ఈ విధంగా తీసుకున్న రుణాలు పొందటంలో, రుణాలను వాయిదాల పద్ధతిలో చెల్లించడంలో వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)ల పాత్ర కీలకంగా ఉంటుంది. ప్రతినెల వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)లు డబ్బులు వసూలు చేసి సంబంధిత లోన్ అకౌంట్‌లో జమ చేస్తారు. ప్రతినెల వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)ల వసూళ్లను సీసీలు క్లస్టర్ల వారీగా పర్యవేక్షిస్తారు. వీటిని మండల స్థాయిలో ఏపిఎం పర్యవేక్షిస్తారు. ఇంతమంది అధికారులు పర్యవేక్షిస్తున్నా.. కనీసం ఏర్పాటు చేసుకున్న లక్ష్యానికి 1 శాతం కూడా వసూలు కాకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తుంది. ఇకనైనా వివోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లు సరిగా పనిచేసి స్త్రీనిధి ఋణాలను వసూలు చేస్తారో లేక ఇదే తంతు కొనసాగుతున్నా..అధికారులు నిద్రావస్థని వీడతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ



నల్లగొండ మార్చి 22(ప్రజాజ్యోతి): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు ముందుకు రావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదరం రాజనర్సింహా అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండలం తుక్కుగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కొండేటి హాస్పిటల్ ను మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని, పేద ప్రజలకు కూడా వైద్య సేవలు అందించాలని సూచించారు. కొండేటి హాస్పిటల్ మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సునీత రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కే లక్ష్మారెడ్డి, టి పి సి సి కార్యదర్శి కొండేటి మల్లయ్య, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ కే సౌమ్య, డాక్టర్ కొండేటి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

చిట్యాల మార్చి 22(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో చరిత్రగాంచిన తొలి తెలుగు చక్రవర్తి నవశక సృష్టికర్త ప్రథమాంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. భవాని కుమ్మరి సంఘం అధ్యక్షులు కంభంపాటి నరసింహ ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంభంపాటి నరసింహ మాట్లాడుతూ చరిత్రగాంచిన తొలి తెలుగు నవశక సృష్టికర్త ప్రతమాంధ్ర పాలకుడు శాలివాహన చక్రవర్తి కాంస్య విగ్రహాన్ని కొత్తపేటలోని శిల్పి రాజకుమార్ వుడయార్ శిల్ప శాలలో రూపుదిద్దుకుంది. ఈ విగ్రహాన్ని శాలివాహన చక్రవర్తి జయంతి రోజున మార్చ్ 22న గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో నెలకొల్పారు. అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో గుంటూరు జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం వారు ఈ విగ్రహాన్ని తయారు చేయించారు. అని తెలిపారు. అశోకుడు కాలంలో మగధ సామ్రాజ్యానికి శాలివాహన చక్రవర్తి సామంతుడుగా ఉంటూ ప్రతిపత్తితో పాలన సాగించారని అన్నారు. ప్రతి ఒక్కరూ శాలివాన చక్రవర్తి గురించి తెలుసుకొని చక్రవర్తి ఆశయ సాధనకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవాని కుమ్మరి సంఘం నాయకులు ఆరూరి సత్తయ్య, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మిడిదొడ్డి శ్రీరాములు, ఉట్కూరి బాలకృష్ణ, బొడ్డుపల్లి లింగయ్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రూ.50,000కి మాత్రమే అనుమతి

**సీజ్ అయిన నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 22(ప్రజాజ్యోతి):జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.శుక్రవారం కలెక్టరేట్ లో ఎన్నికల నేపథ్యంలో సీజ్ అయిన నగదు విడుదల కోసం జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని జి 38 రూమ్ నందు గ్రీవెన్స్ కమిటి కార్యాలయం ఎర్పాటు చేయడం జరిగింది.ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ.50వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకుని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు.నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తం లో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తారని తెలిపారు.ఒక వేల రూ.10 లక్షలపైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియ పరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.అత్యవసరంగా తీసుకోని వెళ్లే డబ్బులకు అధికారులకు ఆధారాలుగా నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి,వస్తువులు,ధాన్యం విక్రయ నగదు అయితే సంబంధిత బిల్లు,భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యు మెంట్లు,వ్యాపారం సేవల నగదు అయితే లావాదేవీలు వివరాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు.ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు,ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ లోని జిల్లా గ్రీవెన్సు కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని కలెక్టర్ తెలిపారు.జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇంచార్జి జెడ్పి సీ ఈ ఓ వి వి అప్పారావు,నెంబర్ :8374566222 ని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈఓ వివి అప్పారావు,డి ఆర్ డి ఓ మధు సూదన్ రాజ్,జెడ్ పి డిప్యూటీ సీఈఓ శిరీష,ఎఓ సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస రాజు,తదితరులు పాల్గొన్నారు.

## టెయిల్ పాండ్ ప్రాజెక్టు వద్ద తనిఖీలలో 2,69,500 నగదు స్వాధీనం



మిర్యాలగూడ, మార్చి 22, ( ప్రజా జ్యోతి ): ఎన్నికల కోడ్ తనిఖీలలో భాగంగా శుక్రవారం అడవిదేవులపల్లి మండలం టేల్ పాండ్ ప్రాజెక్ట్ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద బైక్ పై తరలిస్తున్న 2,69,500 రూపాయల నగదు పట్టుబడినట్లు అడవిదేవులపల్లి ఎస్సై హరిబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పలనాడు జిల్లా, రెంటచింతల మండలం, మల్లారం గ్రామానికి చెందిన సగినాల నరేష్ బైక్ పై నగదు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని అడవిదేవులపల్లి మండలం బాలంపల్లి వైపు వస్తుండగా బైక్ ఆపిత్తనికి చేయగా నగదు పట్టుబడినట్లు తెలిపారు. ఎలాంటి ఆధార పత్రాలు లేకపోవడంతో నగదును మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు ఎస్ ఐ తెలిపారు.

## గ్రామాలలో నీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్**

పెన్ పహాడ్ మండలం మార్చి 22(ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం అనంతారం గ్రామపంచాయతీ ని విజిట్ చేయడం జరిగింది, గ్రామపంచాయతీలో ఉన్న నర్సరీని పరిశీలించారు. ఈ సంవత్సరం హరితహారం కార్యక్రమం వరకు నర్సరీలలో మొక్కలు రెడీగా ఉంచాలని



సూచించారు. ప్రతిరోజు నీరు కొట్టాలని, నర్సరీలోని మొక్కలు షిఫ్టింగ్, గ్రేడింగ్ చేయాలని సూచించారు, త్రాగునీటి కొరత రాకుండా గ్రామపంచాయతీలో చేతి పంపులు పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని. గ్రామాలలో చేతి పంపులు పని చేస్తున్నాయా లేదా అని చెక్ చేశారు, పశు వుల తొట్టిలో నీళ్లు నింపడం పరిశీలించారు. వేసవిలో పశు వులకి నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈరోజు గ్రీన్ డే ఫ్రైడే లో భాగంగా మొక్కలకి నీరు కొట్టడం జరిగింది, గ్రామపంచాయతీలో ఉన్న అన్ని మొక్కలకి, ప్రకృతి వనాలలోని మొక్కలకు రెగ్యులర్ గా నీరు కొట్టాలని సూచించారు, గ్రామపంచాయతీలోని ప్రజలకి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంటలు ఎండిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి**

పెన్ పహాడ్ మండలం మార్చి 22(ప్రజా జ్యోతి): పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చీదెళ్ల ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలో తండాలలో రైతులు వరి పంట వేసిన పూర్తిస్థాయిలో ఎండిపోయా యని ప్రభుత్వ అధికారులు అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. పెన్పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల, గాజులమల్కాపురం, చెట్ల ముకుందాపురం, మాచారం, లింగాల, దూపాడు, నూర్జహన్ పేట, ధర్మపురం, సింగారెడ్డి పాలెం గ్రామాలలో పూర్తిస్థాయిలో వరి పొలాలు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోయినాయని అన్నారు. ఒక్కో రైతు ఎకరాకు 25 నుంచి 30 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల అవగాహన రాయిత్యంతోనే రైతులు రోడ్డున పడ్డారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం హయాంలో మొన్నటి వరకు జాలువారిన పంట పొలాలు నేడు బీడు భూములుగా మారాయని ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నష్టపోయిన పంటను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## ఆర్థిక సహాయం అందజేసిన శివసేన ఫౌండేషన్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 22(ప్రజాజ్యోతి):సూర్యాపేట నుండి నాగర్ కర్నూల్ కు ముగ్గురు స్నేహితులు కలిసి పల్సర్ 220 బైక్ పై వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా,ఇంకొకరు కోమాలో వెళ్లగా,మూడవ వ్యక్తి గోపగోని భరత్ తండ్రి గోపగోని కృష్ణయ్య తన కొడుకుకు మెదడు సర్జరీ చేస్తే బ్రతికే అవకాశం ఉంది అని ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వైద్య సిబ్బంది తెలిపారు.సర్జరీకి రూ.12,000,00 వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.అతడి కుటుంబానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులకు గురవుతున్నారు.హైదరాబాద్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా గోపగోని భరత్ కు యండ్లపల్లి గ్రామంలో శివసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన శివసేన ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణను దోచుకుని ఢిల్లీకి ముడుపులు

**మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు**

**మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి**



హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేతగానితనం వల్లనే రైతులు రోడ్డున పడ్డారని మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం అనుముల మండల పరిధిలోని కొట్టాల చల్మా రెడ్డి గూడెం,గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతగానితనం వల్లనే రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతులు రోడ్డు మీద పడ్డారని ఆరోపించారు. పార్టీలో చేరికల కోసం గేట్లతడం కాదు నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి పంట పొలాలకు నిలిచ్చి రైతులయు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే నీళ్లు ఇచ్చి పంట పొలాలను రైతులను ఆదుకోవాలసింది పోయి జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు రైతుల వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రశ్నించారు.రైతుల సమస్యలపై అవగాహన లేక,మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ,తప్పులు సమస్యలను ఎత్తిచూపితే కల్లు తాగిన కోతులు లెక్క ఎగిరెగిరి పడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లోకి వెళితే ప్రజలు తరిమికొడతానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.తెలంగాణను దోచుకుని ముఖ్యమంత్రి ఢిల్లీకి ముడుపులు చెల్లిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్,రవీంద్ర కుమార్ నాయక్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ రామచందర్ నాయక్, భువనగిరి యాదాద్రి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎంపీపీలు, ఫాక్స్ చైర్మన్లు,మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీలు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేయాలి

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజాజ్యోతి):సమాచారాన్ని చెరవేసుకొని చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టంగా విధులు నిర్వర్తించాలి అని చెక్ పోస్ట్ నిర్వహణ సిబ్బందిని ఆదేశించిన ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసు అధికారులు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్,ఎన్టీఆర్ రూరల్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు తో కలిసి తెలంగాణ-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద,గరికపాడు వద్ద పోలీస్ చెప్ పోస్ట్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్ పోస్టుల నిర్వహణ,వాహనాల తనిఖీలు,అక్రమ రవాణా పై ఇరు రాష్ట్రాల సరిహద్దులలో సమాచారాన్ని చేరవేసుకోవడం లాంటి అంశాలపై సరిహద్దు జిల్లాల ఎస్పీలు సమీక్షించి పలు సూచనలు చేసినారు.నగదు తరలింపు,మద్యం తరలింపు,అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ మొదలగు వాటిపై ఇరు రాష్ట్రాల సరిహద్దు అధికారులు నిఘా ఉంచి,అప్రమత్తంగా పనిచేసి ఎన్నికల నియమాలని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.అనంతరం ఇరు రాష్ట్రాల చెక్పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను సలహాలను అందించారు.వాహనాలను క్షుణ్ణంగా తాను అన్నానని తనిఖీ చేయాలని,సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.జాతీయ రహదారి 65 కు వచ్చి పోయే అన్ని గ్రామీణ రహదారులపై నిఘా ఉంచాలని అన్నారు.రూ.50 వేల కన్నా ఎక్కువ నగదును తీసుకువెళ్తే సంబంధిత డాక్యుమెంట్లను చూపించాలని,ఎక్కువ మొత్తంలో ఆభరణాలు దుస్తులు,ఎలక్ట్రానిక్ పరికరాలను రవాణా చేస్తున్న ఆధారాలను పరిశీలించాలని కోరారు.ఈ తనిఖీల నందు తెలంగాణ రాష్ట్ర సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,ఆంధ్ర రాష్ట్ర ఎన్టీఆర్ రూరల్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు,కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, నందిగామ ఏసిపి రవికిరణ్,కోదాడ రూరల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి,జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ జానకి రాములు,ఇరు రాష్ట్రాల సరిహద్దు మండలాల ఎస్సైలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు

నిడమనూరు,మార్చి22 (ప్రజాజ్యోతి) :నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో శాలివాహనుల కాలంలో 1122 సంవత్సరంలో పూర్తిగా రాతిస్తంభాలతో నిర్మించిన పురాతన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ముప్పారం గ్రామంలో కొలువైన అలివేలు మంగ, పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మార్చి 21నప్రారంభమైయి.. 26వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.అదేవిధంగా మార్చి 21గురువారం స్వామివారు చినకోవేల నుంచి పెదకోవేలకు చేరుకుంటారు. 22న గరుడసేవ, పరమపద ఉత్సవం, 23న చాత్మర, అంకురారర్పణ, 24న గరుడముద్ద ,25న ఎదుర్కోళ్లు, అనంతరం స్వామివారి తిరుకళ్యాణం కన్నుల పండువగా నిర్వహిస్తారు. సాయంత్రం కల్యాణమూర్తులను గ్రామంలో ఊరేగిస్తారు. 26న పూర్ణాహుతి, చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయని ఈవో నవీన్ ,ఆలయ కమిటీ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బ్రహ్మోత్సవాలకు ఆలయంలో ఆరు రోజుల పాటు ఎంతో వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబు చేశారు. హెూలీ రోజున స్వామి వారి కల్యాణం మేరెడ్డి వంశీయుల ఆధ్వర్యంలో నిర్వహించడం ఇక్కడి సంప్రదాయం బ్రహ్మోత్సవాలకు ఆలయంలో తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో నవీన్, చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్ధం ఏర్పాట్లు చేసి నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.





**శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాటు...**

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో వేంచేసియున్న అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము (తెలిపిన సమాచారం ప్రకారం) శాలివాహన శకము 1122 సంవత్సరము నిర్మితమైనటువంటి పురాత దేవాలయము యొక్క గాలి గోపురమును శాలివాహన శకము 1326 సంవత్సరములో దివంగత మేరెడ్డి బుచ్చిరెడ్డి-లక్ష్మమ్మ దంపతులు నిర్మించి నిత్య కైంకర్యము కోసం భూవసతిని ఏర్పరచి భగవత్ సాన్నిధ్యాన్ని పొందారు. వారి అనంతరం మేరెడ్డి వంశీకులు అప్పటి నుంచి ఇట్టి దేవాలయమును సరియైన రీతిలో వనరులను సమకూరుస్తూ ధూప దీప నైవేధ్యాలను నిరాటంకముగా జరుపుచున్నారు.ఈ దేవాలయం గ్రామమం వెలపల ఉన్నందున చోర నివారణ నిమిత్తం దివంగత మేరెడ్డి కాంతయ్య గ్రామ మధ్యలో శాలివాహన శకము 1526 సంవత్సరములో గుడి నిర్మించి అళ్వార్ వారి విగ్రహ ప్రతిష్టాపన చేసి వారి సన్నిధిలో స్వామివారి ,అమ్మవార్ల ఉత్సవ విగ్రహములోని దేవాలయములో ప్రతి నిత్యం ధూప దీప వారి నైవేద్యాలు ఇప్పటి వరకూ నిరాటంకముగా జరుగుతున్నాయి. ఈదేవస్థానమును మేరెడ్డి వంశస్థులు ప్రభుత్వ దేవాదాయ శాఖ వారికి అప్పగించినప్పటికీ దేవస్థానము పురతనమే శిథిలావస్థకు చేరుకున్నది. కావున ఈ దేవస్థానము అభివృద్ధి పరుచుటకు దేవస్థానము కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటిని ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు.హెూలీ పర్వదిన రోజున స్వామివారి కల్యాణం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. మేరెడ్డి వంశీయులే గతేడాది వరకు ప్రతి ఏటా ఉత్సవాలను నిర్వహించే వారు. మొదటిసారిగా యడవెల్లి వంశానికి చెందిన యడవెల్లి విజయ్ కుమార్ రెడ్డిని చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది. ఈ ఏడాది ఆయన ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు.

**-వైభవంగా బ్రహ్మోత్సవాలు-యడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్**

గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నుంచి ఆరు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం. ఉత్సవాల్లో భాగంగా 25న స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి.



# ఎండిన పంటలపై పాలకుల నిర్లక్ష్యం

**ఎండిన పంటలను సమీక్షించి రైతులను ఆదుకోవాలి**

**మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మార్చి22 (ప్రజా జ్యోతి): ఎండిన పంట పొలాలను పాలకులు సమీక్షించి రైతులను ఆదుకోవాలని మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని ధోతిగూడెం గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గి నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే నది జలాలను సరైన పద్ధతిలో వాడుకొని నీళ్లు ఇచ్చి పంట పొలాలను రైతులను ఆదుకోవాలసింది పోయి జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు రైతుల వైపు కన్నెత్తి చూడడం లేదని అన్నారు. రైతుల సమస్యలపై అవగాహన లేక,మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. వెంటనే మంత్రులు పంట పొలాలను సమీక్షించి ఎకరాకు పదిహేను వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్ నాయక్ బూడిద బిక్షమయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డి ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు బిఅరెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీగా నగదు పట్టివేత

తిరుమలగిరి మార్చి 22 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం పరిధిలోని వెలిశాల గ్రామంలో ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద కాసం శ్రీను అరిపిరాల విలేజ్, రొంది. కృష్ణయ్య విలేజ్ వడి పాముల గల వ్యక్తుల వద్ద 1,24, 920 నగదును పట్టుకొని సీజ్ చేశామని ఎస్ ఐ కే సత్యనారాయణ తెలిపారు

